# అమరసందేశము!

= డాక్టర్ డి. సూర్యభగవానులు =

'స్వర్గమునకన్న ననుగన్న జననికన్న
సర్వ మంగళకరము నా జన్మభూమి.'

అని పాడుతూవుంటే-టెలిగ్రామం వచ్చింది మాధవరావుకు :

'యుద్ధం ఆరంభమయింది! వెంటనే మీ తోడి సైనికుల్తో కలసి రావలసింది' అని. భార్యతో చెప్పాడు: 'నేను యుద్ధానికి వెళ్లాలి' అని.

'యుద్ధం! అని స్థగిత అయింది.

ఒకసారి ఆ భయానక మారణ హోమాలు, విషవాయువులు, యుద్ధ ధ్వనులు, గుండ్లు, ప్రేలుడులు, బాధలు, రక్తపాతాలు, పీనుగుల పెంట కళ్ల వెంట, గిర్ మని తిరిగాయి.

ఇంత జరుగుతున్నా ఆ రేళ్ల బిడ్డకు ఏమీ తెలియదు పాపం!

× × ×

కడసారి చూపుతో తన ఆరేళ్ల బిడ్డను, భార్యను వదలి తోడి సైనికుల్ని కలుసుకున్నాడు.

× ×

ఇక ఆమెకు యీ ప్రపంచమంతా కృత్రిమమని నిరాదరణీయమని అనిపించింది. తన భర్త తన కళ్లకు కరువైనప్పటినుంచి యీ ప్రపంచం శూన్యం అనిపించింది. మరి ప్రపంచమంతా తన భర్తే అనుకున్నప్పుడు అతను లేని జీవితం శూన్యంకదూ!

× × ×

తన ప్రియున్ని తన్నూ నిర్దయతో వేరుపరిచిన యుద్ధాన్ని తలపోసింది. ఆ వచ్చిన కొంచంసేపు టెలిగ్రాంను ముక్కలుచేసింది. కాని ప్రయోజనం?

× × ×

ఆమె నిరాశా జీవితానికి తన ప్రియుని ప్రతిరూపం పుత్రుడు సంజ వెలుగు అయ్యాడు. కాని, ఆ వెలుగులో ఎంతకాలమని జీవించగలదు జీవచ్ఛవంగా.

× × ×

కొన్నాళ్ళకు తన భర్త మాధవరావు విజయోత్సాహంతో గుమ్మం త్రొక్కాడు రేడియోలో వినిపిస్తూంది.

When you go home
Tell them and say
For your tomorrow
We gave our to day

ఇల్లు చేరిన నాఁడు మీరిట్లు చెప్పు!
డౌర! త్యజియించితిమి ఆత్మహర్ష మంద
వర్తమానంబు మీ భవిష్యత్తుకొఱకు
తెలివిమై దానినిక తీర్చిదిద్దుకొనుడు.

(యుద్ధ డైరీలో ఒక పుట)

---

మళ్ళీన వాడైతే అవుగాక! అతన్ని పెళ్ళాడ్తే తనకెంత గౌరవం! ఎంత హోదా!! కారులో షికార్లు, డిన్నర్లకు ఆహ్వానాలు, మంచి మంచి రకరకాలైన దుస్తులు, రుచికరమైన ఆహారాలు, ఫస్ట్‌క్లాస్ 'రిజర్వ్‌డ్' సినిమా 'షో' లూ! ఒక్కటేంటి?-అన్నీ తనకు లభ్యమౌతాయి!! అంతా తనకు బ్రహ్మరథం పడ్తారు!!!"

"తొందరలేదు, శశీ! మీ తల్లిదండ్రులతో ఆలోచించే నీ నిర్ణయాన్ని నాకు తెలుపు-" సీతారామయ్య పలికాడు; నలభై అయిదేళ్ల వ్యక్తైనా పాతికేళ్ల యువతికి లోబడక తప్పలేదు!

"ఆలోచనదేనికి, సీతారామయ్యగారూ! ఇదే నా 'తుదినిర్ణయం' మా వాళ్లతో ఆలోచించాల్సిన అవసరమేలేదు. నా అభిప్రాయమే వారి అభిపార్యియం!" దృఢంగా, నమ్మకంగా పలికింది శశిరేఖ.

"నిజంగానా, శశీ! అయితే నేనెంత అదృష్టవంతుణ్ణి! నువ్వంగీకరించలేమోనని భయపడ్డాను.—"అని నలభై అయిదేళ్ల సీతారామయ్య నిర్ణయం వెనుక జరిగిన బాధల గాథలు, పాపం-శశికేం తెలుసు?

తలిదండ్రుల సమక్షాన పెద్దల ఆశీర్వచనాలతో శశిరేఖ, సీతారామయ్యగారి భార్య అయింది. కట్నపిశాచి కష్టమూ తొలిగిపోయింది.

యవ్వనం, వృద్ధాప్యాన్ని పెనవేసుక పోయింది!!